కెసిఆర్ దీక్షతోనే తెలంగాణ



3వ పేజీలో..

www.bhadradrinews.com

# భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

Bhadradrinews Telugu Daily

హైదరాబాద్, సంపుటి : 3 సంచిక: 308 ఆదివారం 30-11-2025 ఎడిటర్ : చెంగపొంగు సైదులు పేజీలు : 6 వేల:5

Published from Khammam,Circulated by Hyderabad, Karimnagar, adilabad, Nizamabad, Warangal, Nalgonda, Mahabubnagar, Khammam

బి.సి రిజర్వేషన్ల కోసమే

నా ఆమరణ దీక్ష



3 లో..

## కేసీఆర్ ఎప్పుడు రావాలో

# అప్పుడే వస్తారు

### మూర్ఖులు కొందరు కేసీఆర్ కనిపించడం లేదని అంటున్నారు

పది మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి బై ఎలక్షన్స్‌కు రావాలంటూ రేవంత్‌కు సవాల్ విసిరిన కేటీఆర్



రాజీవ్ గాంధీ విగ్రహం స్థానంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టుకుం దామని దీక్షా దివస్ సాక్షిగా ప్రతిజ్ఞ

- ఎక్కడ తగ్గాలో ఎక్కడ తొక్కాలో కేసీఆర్ కు బాగా తెలుసు
- కెసిఆర్‌ది దొంగదీక్ష అన్నోళ్లకు ఉద్యమం ఏం తెలుసు
- చరిత్రను మలుపు తిప్పిన రోజు కేసీఆర్ దీక్ష చేసిన రోజు
- గులాంల ఎగురులాట కొంత కాలమే వచ్చే కాలమంతా గులాబీలదే
- కాంగ్రెస్ నేతలపై మండిపడ్డ కేటీఆర్

**హైదరాబాద్ నవంబరు 29 (భద్రాద్రి న్యూస్):** కొందరు మూర్ఖులు కేసీఆర్ కనిపించడం లేదని అంటున్నా రని గోడకు వేలాడదీస్తే తుపాకీ కూడా మౌనంగానే ఉంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ లేకపోతే తెలంగాణ లేదని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని వారు కేసీఆర్‌ను విమర్శిస్తున్నారని మండిపడ్డారు. పీసీసీ అధ్యక్షుడు కేసీఆర్ దీక్ష.. దొంగ దీక్ష అని మాట్లాడుతున్నారని.. అడ్డమైన మాటలు కొందరు మాట్లాడుతున్నారంటూ ఫైర్ అయ్యారు. సింహం తన గాథను తాను చెప్పుకోకపోతే, వేటగాడు చెప్పే పిట్టకథనే నిజం అనుకుంటారు అంటూ కేటీఆర్ పేర్కొన్నారు. దీక్షా దివస్ కార్యక్రమంలో కేటీఆర్ ...మిగతా 2లో

## ఆత్మత్యాగం కన్నా...
## దీక్షలు గొప్పవేమీ కావు

**ఉద్యమం పేరుతో రాష్ట్రాన్ని దోచుకున్న కేసీఆర్**

గద్దర్, కోదండరాం, అందె శ్రీ, గూడ అంజయ్యలను ఎందుకు విస్మరించారు

**కెటిఆర్ వ్యాఖ్యలను తిప్పికొట్టిన ఎమ్మెల్సీ అద్దంకి**



2



## ముగిసిన తొలిదశ
# నామినేషన్ల గడువు

### రెండు రోజుల్లో సర్పంచ్ స్థానాలకు 8198 నామినేషన్లు

**11502 వార్డు మెంబర్ నామినేషన్ల దాఖలు**

**హైదరాబాద్ నవంబరు 29 (భద్రాద్రి న్యూస్):** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోలాహలం కొనసాగుతోంది. రాష్ట్రంలో తొలి విడత పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ గురువారం ప్రారంభమైన విషయం తెలిసిందే. శనివారంతో మొదటి విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల గడువు ముగిసింది. తొలి రోజే సర్పంచ్, వార్డు సభ్యుల పదవులకు అభ్యర్థుల నుంచి భారీ స్పందన లభించింది. రాష్ట్రవ్యాప్తంగా తొలిరోజు సర్పంచి పదవుల కోసం 3,242 నామినేషన్లు, వార్డు సభ్యుల స్థానాలకు 1,821 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడిరచారు. రెండో రోజు సర్పంచ్ స్థానాలకు 4901 నామినేషన్లు దాఖలు. రెండో రోజు వార్డు మెంబర్ల స్థానాలకు 9643 నామినేషన్లు దాఖలు అయినట్లు తెలిపారు. రెండు రోజుల్లో సర్పంచ్ స్థానాలకు 8198 నామినేషన్లు, 11502 వార్డు మెంబర్ నామినేషన్లు దాఖలు అయినట్లు వెల్లడిరచారు. మొదటి విడతలో 189 మండలాల్లోని 4,236 సర్పంచ్ స్థానాలకు, 37,440 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికల కమిషన్ ఎన్నికలు నిర్వహించనున్నది. 30వ తేదీన నామినేషన్ పత్రాల పరిశీలన చేపడతారు. డిసెంబర్ 3 వరకు ...మిగతా 2లో

## భారత్‌పై నోరు పారేసుకున్న
# పాక్ ప్రతినిధులు

**అక్స్‌ఫర్డ్ చర్చలకు రాకుండా అబద్దాల ప్రచారం**

**గట్టిగా తిప్పికొట్టిన భారత్ ప్రతినిధి**



న్యూఢిల్లీ నవంబర్ 29
తప్పుడు ప్రచారాలు చేయడం ద్వారా తప్పుకోవడం అలవాటు చేసుకున్న పాకిస్థాన్ మరోసారి తన వక్రబుద్ధిని చాటుకుంది. యూకేలో జరిగే ప్రముఖ చర్చలో పాల్గొనకుండా.. భారత్ అధికారులు వెనుదిరిగారంటూ తప్పుడు ...మిగతా 2లో

## మార్చి ఒకటి నుండి సీఎస్‌గా
# సాయి ప్రసాద్

### ప్రస్తుత సీఎస్ విజయానంద్ పదవీ కాలం మరో మూడు నెలలు పొడిగింపు

**అమరావతి నవంబరు 29 (భద్రాద్రి న్యూస్):**



ఏపీ నూతన సీఎస్‌గా జి.సాయిప్రసాద్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. 2026 మార్చి ఒకటో తేదీ నుంచి సాయి ప్రసాద్ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ మేరకు సాధారణ పరిపాలనా శాఖ పొలిటికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేశ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత సీఎస్ కె. విజయానంద్ పదవీకాలాన్ని మరో మూడు నెలల పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది సర్కార్. ఈ మేరకు జీవో నంబర్ 2230ను విడుదల చేసిన ప్రభుత్వం. మరోవైపు, పదిమంది డిప్యూటీ కలెక్టర్‌లకు పోస్టింగ్‌లు ఇస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు జీవో ఆర్టీ నెంబర్ 2228 జారీ చేసిన సీఎస్ విజయానంద్.



## కర్నూలులో రెండు కార్లు ఢీకొని
# ఐదుగురి దుర్మరణం

2

**ఇద్దరు చిన్నారులు సహా ఐదుగురు మృతి**

**మంత్రాలయం దర్శనం కోసం వస్తుండగా ఘటన**

**మృతులు కర్నాటక వాసులుగా గుర్తింపు**

## ఎనర్జీ ఉంటేనే
# పెట్టుబడులు

### స్టోరేజీకి అనుగుణంగా గ్రీన్ ఎనర్జీ

**2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీ టార్గెట్**

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**




**హైదరాబాద్ నవంబరువాల్ 29 (భద్రాద్రి న్యూస్):** గ్రీన్ ఎనర్జీ.. దేశ, ఆయా రాష్ట్రాల అభివృద్ధికి చాలా అవసరమని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ అనే చర్చ జరుగుతుందని అన్నారు. పారిస్ లో జరిగిన అగ్రిమెంట్ ప్రకారం అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 50 శాతం తప్పకుండా గ్రీన్ ఎనర్జీ ఉండాలని అగ్రిమెంట్ చేసిన విషయాన్ని ఆయన ఈ సందర్భంలో గుర్తు చేశారు. తెలంగాణ భవిష్యత్ విద్యుత్ ..మిగతా 2లో

## కర్నాటకలో మళ్లీ
# రాజకీయ సెగ

**కాంగ్రెస్ అధిష్టానం ఆదేశంతో సిద్ధుతో డికె భేటీ**

**ఇరువురు నేతలు బ్రేక్‌ఫాస్ట్ చర్చలు**

**2028లో గెలుపు కోసం చర్చించామని వెల్లడి**



బెంగళూరు,నవంబర్ 29
కర్ణాటక సీఎం కుర్చీ కోసం సమరం వేళ కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాల మేరకు ...మిగతా 2లో

## వేగంగా మామునూరు
# విమానాశ్రయ నిర్మాణం

### ముందుగా ఏటీఆర్ విమానాలు నడుపుతాం



- చురుకుగా కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు
- అమృత్ పథకం కింద వరంగల్ జిల్లాకు రూ.874 కోట్లు
- వరంగల్ పర్యటనలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

2



2

## శ్రీలంకలో
# తుఫానుకు 123 మంది బలి

### అతలాకుతలం చేసిన దిత్వా వరదలు

**మరికొందరి ఆచూకీ గల్లంతు.. దేశంలో అత్యవసర పరిస్థితి ప్రకటన**

# కేసీఆర్ ఎప్పుడు రావాలో అప్పుడే వస్తారు



**మొదటి పేజీ తరువాయి**

మాట్లాడుతూ కేసీఆర్ ఎప్పుడు బయటకు రావాలో అప్పుడే వస్తారని తెలిపారు. ఎదురుదాడి ఎలా చెయ్యాలో కేసీఆర్‌కు తెలిసినంతగా ఇంకెవరికీ తెలియదన్నారు. నాయకుడిని నాయకుడే అంటారని.. అర్భకుడిని అర్భకుడే అంటారంటూ వ్యాఖ్యలు చేశారు. ఇలా మాట్లాడితే తనకు అహంకారం అంటారని.. కానీ తాను ఇలానే మాట్లాడుతానని ఏం చేసుకుంటారో చూసుకోండి అని అన్నారు. మహాభారతంలో పాండవులు హీరోలు. విలన్లు కౌరవులు అని అలాగే రామాయణంలో హీరో శ్రీరాముడు. విలన్ రావణుడని తెలిపారు. ఇప్పుడు తెలంగాణ కథలో హీరో ఉన్నాడు శకునులు, మారీచులు ఉన్నారంటూ కామెంట్స్ చేశారు. చరిత్రను మలుపు తిప్పిన రోజు కేసీఆర్ దీక్ష చేసిన రోజు అని చెప్పుకొచ్చారు. సచ్చుడో తెలంగాణ వచ్చుడో అన్న కేసీఆర్ నినాదం సునామీ తను సృష్టించిందే అన్నారు. కేసీఆర్ దీక్ష విఫలం కావాలని చాలా మంది ప్రయత్నం చేశారని ఆరోపించారు. తెలంగాణ ఉన్నంత కాలం కేసీఆర్ అనే పదాన్ని ఎవరూ తుడిచి వేయలేరని స్పష్టం చేశారు. టైం బాగాలేనప్పుడు గ్రామ సింహాలు కూడా పులుల్లా గర్జిస్తాయంటూ ఎద్దేవా చేశారు. ఎన్నడూ జై తెలంగాణ అననోళ్ళు పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు. మొదటి నుంచి విలన్ పాత్ర పోషిస్తున్నది కాంగ్రెస్ పార్టీ అంటూ విరుచుకుపడ్డారు. పది మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి బై ఎలక్షన్స్‌కు రావాలంటూ సీఎం రేవంత్‌కు మాజీ మంత్రి సవాల్ విసిరారు. సోనియా గాంధీని బలిదేవత అన్నది ఇప్పుడున్న ముఖ్యమంత్రి అని గుర్తుచేశారు. సోనియా గాంధీకి అసెంబ్లీలో ధన్యవాదాలు తెలిపిన సంస్కారి కేసీఆర్ అని అన్నారు. కేసీఆర్ దొంగ దీక్ష అయితే ఆనాడు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు విరమించమని చెప్పిందని ప్రశ్నించారు. రాజీవ్ గాంధీ విగ్రహం స్థానంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టుకుందామని దీక్షా దివస్ సాక్షిగా ప్రతిజ్ఞ చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ హీరోలను విలన్లుగా చిత్రీకరిస్తుందని విమర్శించారు. కాళేశ్వరం మీద కుట్ర జరిగిందని ఆరోపించారు. మేడిగడ్డ బ్యారేజ్‌ను బాంబులు పెట్టి కూల్చివేసే ప్రయత్నం జరిగిందన్నారు. గులాంల ఎగురులాట కొంత కాలమే వచ్చే కాలమంతా గులాబీలదే అంటూ కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

## ముగిసిన తొలిదశ నామినేషన్ల గడువు

నామినేషన్ల ఉపసంహరణకు గడువు విధించారు. అదే రోజు పోటీలో ఉన్న తుది అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. డిసెంబర్ 11న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహించనున్నారు. పోలింగ్ ముగిసిన వెంటనే, అదే రోజు మధ్యాహ్నం ఓట్ల లెక్కింపు చేపట్టి వార్డు సభ్యులు, సర్పంచుల ఫలితాలను వెల్లడిస్తారు.

## ముగిసిన ఇంటర్నెట్ బొమ్మ కస్టడీ

### చంచల్‌గూడ జైలుకు తరలింపు

**హైదరాబాద్ నవంబరు 29**

ఐబొమ్మ పూర్తిపేరు 'ఇంటర్నెట్ బొమ్మ' అని ఈ కేసులో అరెస్టయిన ఇమంది రవి వెల్లడిరచాడు. విశాఖలో సినిమాను బొమ్మగా పిలిచేవాళ్లమని చెప్పాడు. మరో వెబ్‌సైట్‌కు బలపం అని పేరు పెట్టాలని అనుకున్నట్లు తెలిపాడు. డొమైన్‌లో సాంకేతిక సమస్యతో 'ఎల్' అక్షరం తీసి బప్పంగా మార్చినట్లు వెల్లడిరచాడు. శనివారంతో నిందితుడి రెండో విడత కస్టడీ పూర్తయ్యింది. ఇందులో భాగంగా పోలీసులు అతడిని మూడు రోజులపాటు ప్రశ్నించి.. కీలక సమాచారం సేకరించారు. పైరసీ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ గురించి పోలీసులకు రవి వివరించాడు. తాను అప్‌లోడ్ చేసిన సినిమాల్నీ టెలిగ్రామ్ నుంచి తీసుకున్నవేనని చెప్పాడు. అనంతరం నిందితుడిని కోర్టులో హాజరుపర్చారు. ఈ క్రమంలో అతను పోలీసుల ముందు సంచలన విషయాలు వెల్లడిరచాడు. రవి మెయిల్ అకౌంట్స్ రిట్రైవ్ చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు. ఐబొమ్మ, బప్పం వెబ్‌సైట్స్‌లో 21 వేలకు పైగా సినిమాలను గుర్తించారు. పైరసీ వెబ్‌సైట్స్ నుంచి సినిమాలు రికార్డింగ్ చేసినట్టు గుర్తించారు. ఓటీటీలో వచ్చే సినిమాలను కూడా రికార్డింగ్ చేసినట్టు రవి అంగీకరించినట్లు తెలిసింది. రికార్డింగ్ చేసిన ఆడియోలు, వీడియోల క్వాలిటీ పెంచేందుకు కరేబియన్ దీవుల్లో ఔట్ సోర్సింగ్ వారితో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది.పైరసీ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ గురించి రవి పోలీసులకు వివరించాడు. తాను నిర్వహించిన వెబ్‌సైట్లపై కూడా క్లారిటీ ఇచ్చాడు. ఐబొమ్మ పూర్తిపేరు ఇంటర్నెట్ బొమ్మగా వెల్లడిరచాడు. విశాఖలో సినిమాను బొమ్మగా పిలిచేవాళ్లమని.. బొమ్మను ఇంటర్నెట్‌లో చూపిస్తున్నందుకే ఐబొమ్మ అని పేరు పెట్టినట్లు చెప్పాడు. మరో వెబ్‌సైట్‌కు బలపం పేరు పెట్టాలని భావించినట్లు తెలిపాడు. అయితే డొమైన్‌లో సాంకేతిక సమస్యతో ఒ అక్షరం తీసి బప్పంగా మార్చినట్లు వివరించాడు.

## శ్రీలంకలో తుఫానుకు 123 మంది బలి

**కొలంబో నవంబరు 29**

దిత్వా తుఫాను కారణంగా శ్రీలంక చిగురుటాకులా వణికింది. ఈ ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో ఇప్పటి వరకు 123 మంది మరణించగా అనేక మంది గల్లంతయ్యారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ క్రమంలో శ్రీలంక ప్రభుత్వం దేశంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. వరదల వల్ల ఏర్పడిన విధ్వంసం కారణంగా తలెత్తిన అత్యవసర పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే దేశమమంతటా అత్యవసర పరిస్థితిని ప్రకటిస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. శనివారం శ్రీలంకను దాటిన దిత్వా తుఫాను 123 మందికి పైగా ప్రాణాలను బలిగొందని, విధ్వంసం, మౌలిక సదుపాయాలకు నష్టం వాటిల్లిందని ఆ దేశ అధికారులు తెలిపారు. 'దిత్వా శ్రీలంక నుండి భారత తీరం వైపు వెళ్లింది. ఈ క్రమంలో భారీ వర్షం, అధిక వేగంతో కూడిన గాలులు వీశాయి. ఈ తుఫాన్ కారణంగా ఇప్పటికే అనేక ప్రాంతాలు తీవ్రంగా నష్టపోయాయి. ఎంతో మంది జీవనం అస్తవ్యస్తంగా మారింది' అని వాతావరణ శాఖ డైరెక్టర్ జనరల్ అతుల కరుణనాయకే మీడియాతో తెలిపారు. ఇదే సమయంలో విపత్తు నిర్వహణ కేంద్రం శనివారం ఓ ప్రకటనలో పలు విషయాలను వెల్లడిరచింది. వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా అనేక ఇళ్లు ధ్వంసమయ్యాయనియని తెలిపింది. 43వేల మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని డీఎంసీ జనరల్ డైరెక్టర్ సంపత్ తెలిపారు. పోలీసులు, అధికారులు, రెస్క్యూ సిబ్బంది సహాయక చర్యలు కొనసాగుతున్నాయన్నారు. లోతట్టు ప్రాంతాల్లో పరిస్థితి మరీ దయనీయంగా ఉందన్నారు. వందలమందిని తాత్కాలిక పునరావాసాలకు తరలించామని డీఎంసీ జనరల్ డైరెక్టర్ వెల్లడిరచారు.

# ఎనర్జీ ఉంటేనే పెట్టుబడులు

**మొదటి పేజీ తరువాయి**



అవసరాలకు ప్రణాళికలు సిద్ధం చేశామని, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీ టార్గెట్‌తో తెలంగాణ ముందుకు పోతుందని భట్టి వెల్లడిరచారు. తెలంగాణ ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా తీర్చి దిద్దుతున్నామని, హైదరాబాద్ గ్లోబల్ హబ్ కాబోతోందని భట్టి తెలిపారు. 2047 వరకు మూడు ట్రిలియన్‌ల ఎకానమీకి చేరుకోవాలనేది లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. అందుకు కావలసిన పెట్టుబడులకు అవసరమైనది విద్యుత్ అన్నారు. అనుకున్న లక్ష్యం చేరుకోవడానికి ప్లానింగ్ చేస్తున్నాం.. పవర్ డిమాండ్ రాష్ట్రంలో పదేళ్లుగా పెరుగుతుందని తెలిపారు. తాజాగా ప్రజా భవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.2014 నుంచి విద్యుత్తు 14.2 డిమాండ్ గ్రోత్ ఉందన్నారు. 2020` 2021 నుంచి 5.44 గ్రోత్, 2024` 25లో 9.8 శాతం గ్రోత్ కనిపించిందని వెల్లడిరచారు. 2025 నుంచి 34, 35 వరకు తెలంగాణలో 6.4 గ్రోత్ ఉండే అవకాశం ఉందని స్పష్టం చేశారు. మూసి ప్రక్షాళన.. ఫ్యూచర్ సిటీ.. పెట్టుబడుల ఒప్పందం.. పరిశ్రమలు.. డేటా సెంటర్లతో హైదరాబాద్ గ్లోబల్ హబ్‌గా మారబోతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. 8.50 గ్రోత్ ఉండబోతుంది.. 2047 కి లక్ష 39 వేల మెగావాట్ల విద్యుత్ అవసరం తెలంగాణలో 2026 ఏప్రిల్ నాటికి 24769 మెగావాట్ల విద్యుత్ అందుబాటులో ఉంది.. వాడే విద్యుత్తులో 50 శాతం గ్రీన్ ఎనర్జీ వాడాలి.. ఎనర్జీ స్టోరేజ్ ప్లాన్ గతంలో లేదు పదేళ్ల క్రితం ప్లాన్ చేసుకుని ఉంటే బాగుండేది. అవసరాలకు అనుగుణంగా ఎనర్జీ స్టోరేజ్ ప్లానింగ్ లేదు.. గ్రీన్ పవర్ ఎనర్జీ స్టోరేజ్‌కి తెలంగాణ అనుకూలం.. పదేళ్లుగా ఇలాంటి ప్రయత్నాలు చేయలేదు.. కానీ ఏపీ మొదలుపెట్టింది.. తెలంగాణలో మాత్రం ఆ ప్రయత్నమే లేదు.. థర్మల్ పవర్ కంటే.. గ్రీన్ ఎనర్జీ వస్తుంది.. కానీ తెలంగాణ అందుకోలేక పోయింది. మేము అధికారంలోకి వచ్చిన తర్వాత.. డిలైట్ లాంటి వాళ్ళను నివేదిక ఇవ్వండని అడిగాం. ఒక్కరోజు బ్లాక్ ఔట్ అయితే 1500 నుండిరెండు కోట్లు వెల్లడిరచారు.

# భారత్‌పై నోరు పారేసుకున్న పాక్ ప్రతినిధులు

**మొదటి పేజీ తరువాయి**

ప్రచారానికి తెర లేపింది. అయితే, దీన్ని భారత్ గట్టిగా తిప్పికొట్టింది. వివరాల్లోకి వెళితే.. యూకేలో ఆక్స్‌ఫర్డ్ యూనియన్‌లో గురువారం భారత్` పాక్ అధికారుల మధ్య చర్చజరగాల్సి ఉంది. ఇందులో భారత్ తరపున మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఎం.ఎం.నరవాణెళి, సుబ్రమణియన్ స్వామి, రాజస్థాన్ మాజీ ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలట్‌లు పాల్గొనాల్సి ఉంది. పాక్ నుంచి ఆ దేశ మాజీ విదేశాంగ మంత్రి హీనా రబ్బానీ, యూకేలోని రాయబారి మొహమ్మద్, రిటైర్డ్ జనరల్ జుబైరా మహమూద్ హయత్‌లు హాజరుకానున్నారు. అయితే, ఈ చర్చలో పాల్గొనకుండా భారత్ అధికారులు చివరి నిమిషంలో వెనుదిరిగారంటూ యూకేలోని పాక్ రాయబార కార్యాలయం తప్పుడు ప్రచారానికి తెరలేపింది. 'పాక్ బృందం ఇప్పటికే లండన్‌లో సిద్ధంగా ఉంది. ఆక్స్‌ఫర్డ్ చర్చల్లో పాల్గొనాల్సి ఉంది. అయితే, ఇందులో పాల్గొనకుండా భారత్ బృందం వైదొలగాలని నిర్ణయించుకుందని యూనియన్ నిర్వాహకులు తెలిపారు. అందుకు గల కారణాలు మాత్రం తెలపలేదని ఎక్స్‌లో రాసుకొచ్చింది. అయితే పాక్ అబద్ధపు ప్రచారాన్ని భారత్‌కు చెందిన సీనియర్ న్యాయవాది సాయి దీపక్ గట్టిగా తిప్పికొట్టారు. పాక్ తన తప్పుడు ప్రచారాలను ఇంకా కొనసాగిస్తూనే ఉందని ఎద్దేవా చేశారు. సుబ్రమణియన్, నరవాణెళి కొన్ని కారణాల వల్ల చర్చకు హాజరుకాలేకపోతున్నందున, వీరికి ప్రత్యామ్నాయాలు చూపాలని యూనియన్ అధికారులు తనను కోరారని దీపక్ చెప్పారు. ఈ క్రమంలో తాను యూకేకు వెళ్లి మరో బృందంతో చర్చకు సిద్ధమయినట్లు తెలిపారు. అయితే చర్చకు కొన్ని గంటల ముందు యూనియన్ అధికారులు తనకు కాల్ చేసి,పాక్ తరఫున హాజరవ్వాల్సిన బృందం యూకేకు రాలేదని వెల్లడిరచారన్నారు. దీంతో చర్చ ఆగిపోవడం తనకు ఆగ్రహం తెప్పించిందన్నారు. పాక్ బృందం కూడా యూకేలోనే ఉందని, భారత్‌తో చర్చల్లో పాల్గొనేందుకు భయపడి వెనుదిరిగినట్లుగా కనిపిస్తుందని విమర్శించారు. తమను ఎదుర్కోలేక పిల్లల వెనక దాక్కుందని ఎద్దేవా చేశారు. దాయాది బృందం ఇంకా ఆక్స్‌ఫర్డ్‌లోనే ఉంటే తమతో చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు. దీపక్ పోస్టులతో పాక్ ప్రకటనలు తప్పు అని మరోసారి స్పష్టమైంది. పాక్ చర్చలో పాల్గొనాల్సి వస్తే బేలతనం బయటపడుతుందనే ఇలా చేసి ఉంటుందని అనుకుంటున్నారు.

# కర్ణాటకలో మళ్లీ రాజకీయ సెగ

**మొదటి పేజీ తరువాయి**

ముఖ్యమంత్రి సిద్ధరామయ్య , ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌లు శనివారం బ్రేక్‌ఫాస్ట్ చేసేందుకు ఒక్కచోట కలిశారు. ఇక్కడ ఇద్దరు నేతల మధ్య సయోధ్య కుదిర్చేందుకు కాంగ్రెస్ నానా తంటాలు పడుతోంది. ఎట్టకేలకు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మధ్య శనివారం ఉదయం బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్ జరిగింది. దీనికి సంబంధించి డీకే శివకుమార్ ఎక్స్‌లో పోస్ట్ కూడా చేశారు. ఉదయం బెంగళూరులోని కావేరి నివాసంలో అల్పాహార సమావేశం కోసం ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను కలిశానని డీకే చెప్పారు. కర్ణాటక ప్రాధాన్యతలు, ముందుకు సాగాల్సిన మార్గాలపై ఫలప్రదమైన చర్చ జరిగిందని వెల్లడిరచారు. అయితే, డీకే శివకుమార్ తన ఎక్స్ సందేశంలో తెలుపనప్పటికీ సీఎం సిద్ధరామయ్యతో టీపార్టీ మీటింగ్ ముఖ్యంగా రొటేషనల్ సీఎం ఒప్పందంపై చర్చించుకునేందుకే నన్నది అందరికీ తెలిసిన విషయమే. కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాల మేరకే ఇరువురు నేతలు టీపార్టీ మీటింగ్ పేరిట కలుసుకుని మాట్లాడుకున్నట్టు సమాచారం. ఇలా ఉండగా, 2023లో కర్నాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత, ఎవరు రాష్ట్రానికి సీఎం కావాలన్న ప్రశ్న ఉదయించింది. అయితే, అధిష్టానం సూచన మేరకు ఇరువురు నేతలు రొటేషనల్ ఒప్పందం ప్రకారం ముఖ్యమంత్రిగా వ్యవహరించలన్న ఒప్పందం జరిగింది. దీంతో సిద్ధారామయ్య సిఎంగా, శివకుమార్ డిప్యూటీగా నియమితులయ్యారు. ఇప్పుడు, ఆయా కాలం పూర్తయ్యే సమయంలో, ఈ ఒప్పందం మళ్లీ తెరమీదకి వచ్చింది. ప్రజల ఎన్నికల తీర్పు ప్రకారం 2028 వరకు పూర్తి కాలంపాటు సీఎంగా వ్యవహరిస్తానని సీఎం సిద్ధరామయ్య పలు సందర్భాల్లో వ్యాఖ్యనించారు.

# రేపటి నుంచి పార్లమెంట్ సమావేశాలు

### నేడు రాజ్‌నాథ్ అధ్యక్షతన నేడు అఖిలపక్ష భేటీ

**న్యూఢిల్లీ నవంబరు 29**

పార్లమెంటు శీతాకాల సమావేశాలు డిసెంబర్ ఒకటవ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. డిసెంబర్ 19వ తేదీ వరకూ ఈ సమావేశాలు జరుగుతాయి. సమావేశాలకు ముందు సంప్రదాయంగా నిర్వహించే అఖిలపక్ష సమావేశాన్ని ఆదివారం నిర్వహించ నున్నారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ఈ అఖిలపక్ష సమావేశం జరుగనుంది. పార్లమెంటు సమావేశాలు సజావుగా జరిగేలా సహకరించాలని కేంద్రం కోరనుంది. సోమవారం నుంచి ప్రారంభమయ్యే పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో పలు అంశాలపై చర్చకు విపక్షం కసరత్తు చేస్తోంది. సర్‌తో సహా ఢల్లీ కాలుష్యం తదితర అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉంది. ఇకపోతే కీలకమైన పౌర అణు ఇంధన రంగంలో ప్రైవేటు రంగానికి ఆహ్వానం పలికేందుకు ఉద్దేశించిన 'ది ఆటమిక్ ఎనర్జీ బిల్లు`2025'తో సహా 10 కీలక బిల్లులు సభ ముందుకు రానున్నాయి. పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న కీలకమైన బిల్లులలో 'ది ఆటకమిక్ ఎనర్జీ బిల్లు`2025'తో పాటు సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్ బిల్లు (ఎస్ఎంసి)`2025, జాతీయ రహదారుల (సవరణ) బిల్లు, అర్బిట్రేషన్, కాన్సిలియేషన్ (సవరణ) బిల్లు, ఇన్సూరెన్స్ చట్ట (సవరణ) బిల్లు, ఇన్సాల్వెన్సీ, దివాలా కోడ్ (సవరణ) బిల్లు, కార్పొరేట్ చట్ట (సవరణ) బిల్లు, ది హైయర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా బిల్లు`2025, ది మణిపూర్ గూడ్స్ అండ్ సర్వీసెస్ టాక్స్ (సవరణ) బిల్లు`2025, జన్ విశ్వాస్ (నిబంధనల సవరణ) బిల్లు`2025 ఉండనున్నాయి. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా చట్టం`1992, డిపాజిటరీస్ చట్టం`1996, సెక్యూరిటీస్ కాంట్రాక్ట్స్ (నియంత్రణ) చట్టం`1956లను విలీనం చేసేందుకు 'సెక్యూరిటీస్ మార్కెట్స్ కోడ్ బిల్లు`2025'ను కేంద్రం తీసుకువస్తోంది. జాతీయ రహదారుల విస్తరణ, పొడిగింపు కోసం అవసరమైన భూసేకరణ ప్రక్రియ వేగంగా, అత్యంత పారదర్శకంగా జరిగేందుకు వీలుగా నేషనల్ హైవేస్ (సవరణ) బిల్లును తెస్తోంది. చేయని తప్పులకు కంపెనీ డైరెక్టర్లు బాధ్యులు అవుతున్నందున అవాంఛనీయ దర్యాప్తు, విచారణల నుంచి రక్షణ కల్పించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ఆర్బిట్రేషన్, కాన్సిలేయేషన్ చట్ట సవరణ బిల్లును పార్లమెంటులో కేంద్రం ప్రవేశపెట్టనుంది. దీనిపై సూచనల కోసం కమిటీకి సిఫారసు చేసే అవకాశం ఉంది. కాగా, ది హయ్యర్ ఎడ్యుకేషన్ కమిషన్ ఆఫ్ ఇండియా బిల్లుతో ఏకీకృత ఉన్నత విద్యా కమిషన్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం కొత్త బిల్లు తీసుకు రానుంది. కాగా, చండీగఢ్ కేంద్ర పాలిత ప్రాంతాన్ని రాజ్యాంగంలోని 240వ అధికరణ పరిధిలోకి తెచ్చే బిల్లు పార్లమెంటులో ప్రవేశపెడతారని అనుకున్నప్పటికీ అలాంటి ఆలోచన ఏదీ లేదని ఇటీవల కేంద్రం ప్రకటించింది. కాగా, ఈసారి పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో పలు అంశాలను లేవనెత్తేందుకు విపక్షాలు కసరత్తు చేస్తున్నాయి. ప్రధానంగా ఎస్ఐఆర్ ఓటర్ల సవరణ జాబితా, అదానీ అంశం, ఢల్లీ పొల్యూషన్ వంటి అంశాలను లేవనెత్తే అవకాశాలున్నాయి. దీనికి సంబంధించిన విపక్ష నేత రాహుల్ ఇప్పటికే ప్రకటన చేశారు.

## ఆత్మత్యాగం కన్నా... దీక్షలు గొప్పవేమీ కావు

### కెటిఆర్ వ్యాఖ్యలను తిప్పికొట్టిన ఎమ్మెల్సీ అద్దంకి

**హైదరాబాద్ నవంబరు 29**

తెలంగాణ సాధనలో అమరవీరుల త్యాగాల కంటే కేసీఆర్ దీక్షను పెద్దదని చెప్పుకోవడం సరైందా అని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ప్రశ్నించారు. కేసీఆర్ చేసిన దీక్ష నిజంగా ఎలా జరిగిందో ప్రజలందరికీ తెలుసని, ఆ దీక్షను మహోన్నతంగా చూపించడానికి బీఆర్ఎస్ ప్రయత్నం చేయడం దారుణమని వ్యాఖ్యానించారు. ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన శ్రీకాంతాచారి, యాదయ్య, ఇషాన్ రెడ్డి, కానిస్టేబుల్ కిష్టయ్య వంటి అమరవీరుల త్యాగాలు ఎంత గొప్పవో గుర్తు చేశారు. అలాంటి త్యాగాలను పక్కన పెట్టి కేసీఆర్ దీక్షను ప్రోత్సహించడం బీఆర్ఎస్ నాయకుల రాజకీయ నాటకమని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారులకు చూపుతున్న గౌరవం ప్రత్యేకమని, కేసీఆర్ మాత్రం ఉద్యమకారులను జైల్లో పెట్టిన చరిత్ర కలిగి ఉన్నాడని దయాకర్ అన్నారు. తెలంగాణ ప్రజల రుణం తీర్చుకునే పనిలో రేవంత్ రెడ్డి ఉన్నారని, ఆయన పాలన మానవతా స్ఫూర్తిని ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కేసీఆర్ దీక్షపై విమర్శలు చేస్తే కేటీఆర్ ఎందుకు అంత అసహనం చూపుతున్నాడని దయాకర్ ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో పనిచేసిన కాలంలో తెలంగాణ కోసం చిన్నారెడ్డి సంతకాల సేకరణలో మహేష్ గౌడ్ కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. సాగరహారం రోజున కేసీఆర్, కేటీఆర్ ఎక్కడ ఉన్నారని కూడా ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకత్వంపై దయాకర్ ఘాటు వ్యాఖ్యలు చేస్తూ.. కాంగ్రెస్ విలీనానికి కేసీఆర్ అవకాశవాద రాజకీయాల వల్లే అడ్డుపడ్డాడని, మిలియన్ మార్చ్‌ను కూడా వ్యతిరేకించాడని తెలిపారు. గద్దర్, కోదండరాం, అందె శ్రీ, గూడ అంజయ్య వంటి ఉద్యమకారులు కేసీఆర్‌కు నచ్చరని అన్నారు. ఉద్యమ సమయంలో మరణించిన శ్రీకాంతాచారిని బీఆర్ఎస్ గుర్తు చేసుకోవడం లేదని ఎత్తి చూపారు. సోనియా గాంధీ వల్లే తెలంగాణ ఏర్పడిరదని కేసీఆర్ అనేకసార్లు చెప్పినా, అదే సోనియా గాంధీని తర్వాత అవమానించడం అతని స్వభావానికి నిదర్శనమని దయాకర్ చెప్పారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను చంపడానికి కేసీఆర్ ప్రయత్నించాడని ఆరోపించారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యి సోనియా గాంధీకి తెలంగాణ బహుమతి ఇచ్చారని, బీఆర్ఎస్‌గా మారిన రోజే కేసీఆర్ పార్టీలో తెలంగాణ ఆత్మ చనిపోయిందని విమర్శించారు. అందె శ్రీ అంత్యక్రియల సందర్భంగా రేవంత్ రెడ్డి చూపిన మానవత్వం అందరిని ఆకట్టుకుందని అన్నారు. కేటీఆర్ రాజీవ్ గాంధీపై వ్యాఖ్యలు చేస్తే సహించబోమని దయాకర్ హెచ్చరించారు. ప్రస్తుతం బీఆర్ఎస్‌లో 420 ముద్ర వేసుకున్న నాయకులు మాత్రమే మిగిలారని, సర్పంచ్ ఎన్నికల్లో సెంటిమెంట్ కోసం హడావిడి చేస్తున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ ఉద్యమం పేరిట రాష్ట్రాన్ని దోచుకున్నవారు బీఆర్ఎస్ నాయకులేనని వ్యాఖ్యానించారు.

## కర్నూలులో రెండు కార్లు ఢీకొని ఐదుగురి దుర్మరణం

**కర్నూలు నవంబర్ 29**

కర్నూలు జిల్లా పరిధిలో శనివారం ఉదయం రెండు రోడ్డు ప్రమాదాలు సంభవించాయి. ఓ ప్రమాదంలో రెండు కార్లు ఢీకొని ఐదుగురు కర్నాకట వాసులు దుర్మరణం చెందారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలోని కొటేకల్ గ్రామం వద్ద ఈ ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది.. రెండు కార్లు ఢీకొన్న ఈ ఘటనలో ఇద్దరు చిన్నారులు సహా మొత్తం ఐదుగురు మృత్యువాత పడ్డారు. మరో నలుగురు గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆదోనికి తరలించారు. కర్ణాటక నుంచి శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం దర్శనం కోసం మంత్రాలయం వెళ్తుండగా.. కోటేకల్ గ్రామ సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. మృతులంతా ఒకే కుటుంబానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. వీరిని కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లా చిక్కహోసల్లి గ్రామానికి చెందిన.. వెంకటేశప్ప(60), ఆయన కూతురు మీనాక్షి(32), అల్లుడు సతీశ్(36), మనవళ్లు రుత్విక్, బన్నీగౌడ్‌లుగా తేల్చారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. బెంగళూరు నుంచి మంత్రాలయం వెళ్తున్న కర్ణాటక బస్సు పత్తికొండ పరిధిలోని తుగ్గలి, రాతన గ్రామాల మధ్య బోల్తాపడిరది. ఆ సమయంలో బస్సులో 29 మంది ప్రయాణికులు ఉన్నట్టు సమాచారం. వారిలో ఇద్దరు వ్యక్తులకు స్వల్ప గాయాలయ్యాయి.



## వేగంగా మామునూరు విమానాశ్రయ నిర్మాణం

**వరంగల్ నవంబరు 29**

వరంగల్ విమానాశ్రయం నిర్మాణ పనులు వేగవంతం చేయాలని నిర్ణయించామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడిరచారు. ఇక్కడి నుంచి ముందుగా ఏటీఆర్ విమానాలు నడపాలని భావిస్తున్నట్లు తెలిపారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి శనివారం వరంగల్‌లో పర్యటించారు. పలు అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. ఆ తర్వాత పౌరుల స్పందన బట్టి మరిన్ని సర్వీసులు నడుపుతాం అన్నారు.. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులు కూడా వేగంగా సాగుతున్నాయి. అమృత్ పథకం కింద వరంగల్ జిల్లాకు రూ.874 కోట్లు మంజూరయ్యాయి. కాజీపేట రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని చెప్పామని అన్నారు. హృదయ్ పథకం కింద పురాతన ఆలయాల పునరుద్ధరణకు కేంద్రం నిధులు ఇచ్చింది. రామప్ప ఆలయం అభివృద్ధి కోసం కేంద్రం రూ.146 కోట్లు ఖర్చు చేస్తోందని కిషన్‌రెడ్డి వివరించారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై కాంగ్రెస్‌కి చిత్తశుద్ధి లేదని కిషన్‌రెడ్డి విమర్శలు చేశారు. బీసీలకు కాంగ్రెస్ అన్యాయం చేసిందని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్‌దే పూర్తి బాధ్యత అని ఈ విషయంలో ఆ పార్టీది కపట నాటకమని ఎద్దేవా చేశారు. బీజేపీకి ప్రధాన శత్రువు కాంగ్రెస్ మాత్రమే అని స్పష్టం చేశారు. రిజర్వేషన్లపై బీఆర్ఎస్‌కు మాట్లాడే నైతికత లేదని ఆక్షేపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు బీసీలకే కేటాయిస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఫిరాయింపులను ప్రోత్సహించాయని మండిపడ్డారు. బీసీలకు ఇచ్చే సీట్లలో ముస్లింలు పోటీచేసే అవకాశం ఉందని, ఇది బీసీలకు అన్యాయం చేసినట్లు కాదా అని ప్రశ్నించారు. మేడారం జాతరకు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తుందని స్పష్టం చేశారు కిషన్‌రెడ్డి. మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు సంబంధించిన భూసేకరణ చివరి దశలో ఉందని చెప్పుకొచ్చారు. ఎయిర్‌పోర్ట్ విషయంపై కొంతమంది రైతులు కోర్టుకెళ్లారని.. తాము చట్టపరంగా ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. ఈ విషయంపై ఎయిర్‌లైన్స్ కంపెనీలతో తాము మాట్లాడుతున్నామని వివరించారు. ఎయిర్‌పోర్టులు కట్టడమే కేంద్రం బాధ్యత అని విమానాలు నడిపేది ప్రైవేటు కంపెనీలేనని తెలిపారు. హైదరాబాద్ నుంచి పరిశ్రమలు పోతే మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడతారని.. ఈ విషయంపై తాము పోరాడుతున్నామని చెప్పుకొచ్చారు. పరిశ్రమలపై సీఎం రేవంత్‌రెడ్డి ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# కెసిఆర్ దీక్షతోనే తెలంగాణ



- రాష్ట్ర సాధనలో సింగరేణి కార్మికుల పాత్ర మరువలేనిది
- బిసిలకు అండగా బిఆర్ఎస్
- దమ్మూంటే పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టండి
- దీక్ష దివస్ లో రాజ్యసభ సభ్యుడు వద్ది రాజు రవిచంద్ర

**భద్రాద్రి కొత్తగూడెం,నవంబర్ 29 (భద్రాద్రిన్యూస్ ):** కెసిఆర్ పోరాటంతోనే తెలంగాణ రాష్ట్ర వచ్చిందని ఈ విషయాన్ని కాంగ్రెస్ పెద్దలు గ్రహించాలని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని శనివారం బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ లో నిర్వహించిన దీక్ష దివస్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా ప్రగతి మైదానంలో అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాధనలో సింగరేణి కార్మికులు కూడా కీలక పాత్ర పోషించారని అన్నారు. నాడు కెసిఆర్ తెచ్చిన తెలంగాణ వల్లే నేడు ఎంతో మంది నాయకులు ప్రజా ప్రతినిధులుగా పదవులు అనుభవిస్తున్నారని అది కాంగ్రెస్ నాయకులు తెలుసుకోవాలని అన్నారు. కెసిఆర్ లేని తెలంగాణ ఎవరు చూడలేరని అన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. బీసీలను మోసం చేసి రిజర్వేషన్లకి అడ్డుపడ్డారని దమ్మూంటే ఎంపీటీసీ ఎన్నికల కైనా బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టాలని అన్నారు. స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చూపెడతామని అందుకు కార్యకర్తలంతా సిద్ధంగా ఉండాలని అన్నారు. జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు మాట్లాడుతూ కేసీఆర్ చేసిన అంకుటిత దీక్ష వల్లనే మనకు తెలంగాణ వచ్చిందని ఎంతోమంది నాయకులు తెలంగాణ కోసం కష్టపడిన చివరికి సాధించలేకపోయారని కానీ అది కేసీఆర్ వల్లే సాధ్యమైందని అన్నారు. కెసిఆర్ తెలంగాణ తీసుకురావడం వల్లనే ఈరోజు ముఖ్యమంత్రి స్థానంలో రేవంత్ రెడ్డి ఉన్నారని లేకుంటే ఇలాంటి పదవులు వచ్చాయా అని ప్రశ్నించారు. మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు మెచ్చ నాగేశ్వరావు, హరిప్రియ, తెలంగాణ ఉద్యమకారుడు ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షుడు దిండిగల రాజేందర్ లు ఈ సమావేశంలో కేసీఆర్ ఉద్యమం గురించి తెలంగాణ సాధన గురించి మాట్లాడారు. స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చూపెడతామని అన్నారు. అనంతరం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఇంచార్జ్ రావులపల్లి రాంప్రసాద్, పాల్వంచ నాయకులు మంతపురి రాజు గౌడ్, కొట్టి వెంకటేశ్వర్లు, కాంపెల్లి కనకేష్, సింధు తపస్వి, సంకు బాపన అనుదీప్, బత్తుల వీరయ్య, రాజశేఖర్, నవతన్, మాజీ ఎంపీపీలు సోనా, శాంతి, అరుణ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు కోసం రేగులగూడెం గ్రామస్తుల ఆందోళన

- ఏజెన్సీ గ్రామాలపై వివక్షత అని ఆరోపణ
- వెంటనే బీటీ రోడ్డు చేపట్టాలని డిమాండ్



**కారేపల్లి, నవంబర్ 29(భద్రాద్రి న్యూస్):** కంకరతేలిన రహదారిపై నిత్యం నరకయాతన పడుతున్నామని, ప్రజాప్రతినిధులు-అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ శనివారం రేగులగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామస్తులు ఆందోళనకు దిగారు. 2006లో ప్రధానమంత్రి సడక్ యోజన కింద కారేపల్లి రైల్వే గేట్ నుండి అనంతారం మీదుగా గోవింద్‌తండా వరకు బీటీ రోడ్డు మంజూరైంది. అయితే గుత్తేదారు పనులు మధ్యలోనే ఆపివేయడంతో రైల్వే గేట్ నుండి అనంతారం వరకూ దాదాపు 2 కిలోమీటర్ల రహదారి ఇప్పటికీ బీటీ కాలేదు. రెండు దశాబ్దాలుగా ఈ కంకరతేలిన రహదారిపై 10 గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండటాన్ని గ్రామస్తులు బాధతో పేర్కొన్నారు. అనంతారం నుండి గోవింద్‌తండా వరకు తర్వాత కాలంలో బీటీ అయినప్పటికీ, రైల్వే గేట్ నుంచి అనంతారం వరకు మాత్రం పనులు పూర్తి చేయకపోవడమే ప్రభుత్వం, అధికారులు ఏజెన్సీ గ్రామాలపై చూపుతున్న వివక్షత అని వారు తీవ్రంగా విమర్శించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, కలెక్టర్లుఎవరికి వినతులు ఇచ్చినా స్పందన రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యను వెంటనే పరిష్కరించి రోడ్డు పనులు ప్రారంభించాలనే వారు డిమాండ్ చేశారు. స్పష్టమైన హామీ రాకపోతే స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరిస్తామని గ్రామస్తులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈసం ఐలయ్య, పిట్టల వెంకటేశ్వర్లు, ఆవుల కృష్ణసాగర్, రెడ్డిబోయిన రాంకోటి, ఆవుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బి.సి రిజర్వేషన్ల కోసమే నా ఆమరణ దీక్ష

- హిందూ బి.సి మహాసభ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్
- బి.సి రిజర్వేషన్ల చట్టం చేసిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలి
- ఆమరణ దీక్ష చేస్తున్న సిద్ధేశ్వర్‌కు సంఘీభావం తెలిపిన ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్



**వరంగల్, నవంబర్ 29( భద్రాద్రి న్యూస్):** నా ఆమరణ దీక్షతో స్థానిక సంస్థల్లో బి.సి లకు 42 శాతం రిజర్వేషన్లు సాధిస్తానని, తెలంగాణలోని బి.సి ఉద్యమ శక్తులతో పాటు ఎస్సీ, ఎస్టీ సంఘాలు నా పోరాటానికి మద్దతుగా నిలవాలని హిందూ బి.సి మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ లో బి.సి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ఆ ప్రక్రియ పూర్తి కాకుండానే సర్పంచ్ ఎన్నికలకు వెళ్ళడాన్ని నిరసిస్తూ రెండు రోజుల క్రితం ఆమరణ నిరహార దీక్ష చేపట్టిన సిద్ధేశ్వర్ ను హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో శనివారం ప్రజా సంఘాల నాయకులు పరామర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణలో ఆగమేఘాల మీద 17 శాతం బీసీ రిజర్వేషన్ లతో ఎన్నికలకు వెళ్ళి సీఎం రేవంత్ రెడ్డి బీసీలకు మిగిల్చుతుంది నమ్మకద్రోహం, నయవంచన, మోసమని వారి లెక్కల ప్రకారమే 56 శాతం ఉన్న బీసీలకు 42 శాతం ఇస్తామన్న హామీని తుంగలో తొక్కి తప్పనిసరి పరిస్థితుల్లో 23 శాతం ఇవ్వాల్సి వస్తుందని చెబుతూ చివరికి 17 మాత్రమే బీసీలకు రిజర్వ్ చేశారని అన్నారు. ఎనకటికి ఒక సామెత ఉంది " పంచ పాండవులంటే మంచం కోళ్లోలాగ ముగ్గురనీ" అని రెండు వేళ్ళు చూపినట్టు తెలంగాణలో నమ్మకద్రోహాన్ని సమర్ధించుకోవడానికి పార్టీ తరపున 60 శాతం ఇవ్వనున్నట్లు చెబుతున్నారని విమర్శించారు. కానీ పంచాయతీ ఎన్నికలు పార్టీ గుర్తుల మీద జరిగేవి కావని, వారి పార్టీ తరపున ఎవరికి ఇచ్చారనేది లెక్క పత్రం ఏది ఉండదని, ఒకవేళ ఏదైనా గ్రామంలో వారి పార్టీ తరపున బీసీ అభ్యర్థి ఫలానా అని పైకి చెబుతూ లోలోపల మరో ఆధిపత్య అభ్యర్థిని రెబల్ గా నిలబెట్టి గెలిపించుకొని తిరిగి పార్టీలో కలుపుకునే కుట్రలే ఉంటాయని, ఇటువంటి కుట్రలు ఎన్నో చేసినవారే బీసీలను మరోసారి మోసగించడానికి వారి వ్యూహం ఉందని అన్నాడు. ఉదయపూర్ డిక్లరేషన్ అమలు నుండి తప్పించుకోవడానికి కామరెడ్డి డిక్లరేషన్ ముందుకు తెచ్చారని, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ ఆశ చూపుతూ ఎమ్మెల్యే సీట్లు, మంత్రి పదవులు, కార్పొరేషన్ పదవులు, నామినేటెడ్ పదవులు, ఎమ్మెల్సీలు అన్నిట్లో అగ్రభాగం వారి వర్గానికే ఇచ్చుకున్నాడని అన్నారు. చివరికి 42 శాతం రిజర్వేషన్లు నాన్చి, నాన్చి అనేక విన్యాసాలు చేసి చట్టబద్ధంగానే 42 శాతం ఇస్తామని మాయమాటలు చెప్పి సడిసప్పుడు లేకుండా తడి గుడ్డతో బీసీల గొంతు కోశారని అన్నారు. 42 శాతం రిజర్వేషన్ కోసం, కులగణన కోసం నేను రెండుసార్లు ఆమరణ ద్దీక్ష చేసిన విషయం మీకు తెలిసిందేనని, చట్టసభల్లో బి.సి వాటా కోసం 400 కిలోమీటర్ల పాదయాత్ర చేసి లక్షలాది ప్రజలను చైతన్యం చేశామని పూలే, అంబేద్కర్, గాంధీ, పెరియార్ లాంటి మహనీయుల స్ఫూర్తితో శాంతియుత పోరాటాలతో బి.సి హక్కుల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కొద్దిపాటి తేడాతో అన్ని అగ్రకుల నాయకత్వ పార్టీలు బీసీలకు ద్రోహం చేస్తూనే వస్తున్నాయని, ద్రోహం కంటే నమ్మక ద్రోహం బరించలేనంత మోసమని, అంతటి నమ్మక ద్రోహం చేస్తున్న వాడిగా రేవంత్ రెడ్డి మిగిలిపోనున్నాడని అన్నారు. సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఉన్న బీసీ రాజకీయ ఆశావాహుల పరిస్థితి నేడు అగమ్య గోచరంగా మారిందని, పల్లెల్లో గెలుపుతోనే ఢిల్లీ గెలుపు ముడిపడి ఉంటుందని, పల్లెల్లో గెలవలేనప్పుడు భవిష్యత్ లో ఎంపీటీసీ, జెడ్పిటిసి, ఎమ్మెల్యే, ఎంపీ ఎలా గెలవగలమని అన్నారు. బీసీ ఆశావహుల ఆశలకు పల్లెల్లో బొంద పెట్టిన రేవంత్ రెడ్డి కుట్రలను, నమ్మక ద్రోహాన్ని ఎండగడుతూ పల్లెల్లో బీసీల ఐక్యతను నిలబెట్టుకోవాడానికి, బీసీ అభ్యర్థులను గెలిపించుకోవడానికి ఉద్యమించాల్సిన సమయమని అన్నారు. దీని కోసం పల్లె నుండి పట్నం వరకు రిలే దీక్షలతో, ఆమరణ దీక్షలతో ఎవరికి తోచిన విధంగా వారు బీసీ ఉద్యమంలో కదలిక రావడం కోసం తను మళ్ళీ ఆమరణ నిరాహార దీక్షకు కూర్చున్నానని అన్నారు. ఆమరణ దీక్ష చేస్తున్న బత్తుల సిద్దేశ్వర్ కు గాంధీ ఆసుపత్రిలో సంఘీభావం తెలిపిన ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ మాట్లాడుతూ బి.సి రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించిన తర్వాతనే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని, అలా కాకుండా ముందుకు వెళితే బత్తుల సిద్దేశ్వర్ లాగా రాష్ట్రంలో అన్ని చోట్ల ఆమరణ దీక్షలకు దిగుతామని హెచ్చరించారు. బి.సి రిజర్వేషన్లను చట్టం చేయాల్సిన కేంద్రంలోని బిజెపి పార్టీని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. సిద్దేశ్వర్ సంఘీభావం తెలిపిన వారిలో ఆల్ ఇండియా ఒబిసి జాక్ వైస్ చైర్మన్ పటేల్ వనజక్క, ప్రజాస్వామ్య బి.సి ఉద్యమ వేదిక రాష్ట్ర కన్వీనర్ గాలీబు అమరేందర్, బి.సి న్యాయవాదులు సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి పొన్నం దేవరాజ్ గౌడ్, న్యాయవాదులు టి.లక్ష్మీదేవి, కె సురేష్, తౌడబోయిన రేణుక, వివిధ సంఘాల నాయకులు నందు, కొంగర నరహరి, దుబ్బకోటి ఆంజనేయులు, అలీం, పర్వత సతీష్ పటేల్, పంతుల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో యువకుడు దుర్మరణం

**- కన్నతల్లి కడుపుకోత.. బూడిదై పోతుంటే ఏటా బతికేదా!**



**కారేపల్లి, నవంబర్ 29 (భద్రాద్రి న్యూస్):** సింగరేణి మండల పరిధిలోని బొక్కలు తండా గ్రామంలో జరిగిన విషాద సంఘటన ఒక కుటుంబాన్ని తల్లడిల్లేలా చేసింది. విద్యుత్ ఘాతంతో యువకుడు ప్రాణాలు కోల్పోయిన ఘటన గ్రామాన్ని శోకసంద్రంలో ముంచేసింది. గ్రామానిక చెందిన అజ్మీర బావు సింగ్ - సువాలి దంపతుల చిన్న కుమారుడు అజ్మీర విజయ్ (24) తిరుమలాయపాలెంలో పెళ్లి డెకరేషన్ పనులు చేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. శనివారం సాయంత్రం ఐరన్ పైప్‌ను పైకెత్తే సమయంలో అది 33/11 కేవీ విద్యుత్ తీగలకు తగలడంతో విజయ్ తీవ్ర విద్యుత్ ఘాతానికి గురయ్యాడు. స్థానికులు వెంటనే ఆస్పత్రికి తరలించినా, వైద్యులు చేరుకునేలోపే ప్రాణాలు కోల్పోయినట్లు నిర్ధారించారు. మృతదేహాన్ని ఇంటికి తీసుకురాగానే గ్రామం అంతా ఒక్కసారిగా విషాదంలో మునిగిపోయింది. కన్నతల్లి ఆక్రందిస్తూ, "కొరివి పెట్టి పెంచుకున్న కొడుకు నేడు చితికి చేరేరా నాలో ఉండాల్సిన వాడు నేలవైపయ్యాడా బూడిదై పోతుంటే ఏటా బతికేరా అని విలపించగా, ఆ ఆవేదన చూసిన వారందరూ కంటతడి పెట్టారు. కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు అంతా విజయ్ మృతితో విషాదంలో మునిగిపోయారు. కష్టంలో కుటుంబానికి తోడుగా నిలిచేందుకు స్థానికులు పరామర్శిస్తున్నారు.

# ప్రీసైడింగ్ & పోలింగ్ అధికారులకు శిక్షణ

**- కారేపల్లి వైయస్సార్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా**





**కారేపల్లి, నవంబర్ 29 (భద్రాద్రి న్యూస్):** గ్రామపంచాయతీ రెండవ సాధారణ ఎన్నికలు-2025 నేపథ్యంలో ప్రీసైడింగ్ అధికారులు మరియు ఇతర పోలింగ్ సిబ్బందికి శిక్షణా కార్యక్రమం కారేపల్లి మండల కేంద్రంలోని వైయస్సార్ ఫంక్షన్ హాల్‌లో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో పి. శ్రీనివాస్, ఏపీవో రవీందర్, ఆర్‌పిఓ రాజేష్, ఎంఈఓ జయరాజ్ ముఖ్య అతిథులుగా హాజరై పోలింగ్ ప్రక్రియ, బ్యాలట్ బాక్స్ నిర్వహణ, రూల్స్ & రెగ్యులేషన్‌లపై పాల్గొన్న వారికి మార్గదర్శకాలు అందించారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో పారదర్శకత, నియమ నిబంధనల పాటన ప్రతి అధికారుడి బాధ్యత అని అధికారులు గుర్తుచేశారు. పోలింగ్ స్టేషన్లలో జరిగే విధానాలపై ప్రాయోగిక సూచనలను కూడా వివరించారు. శిక్షణ కార్యక్రమంలో టీచింగ్, నాన్%-%టీచింగ్ ఉపాధ్యాయులు, అగ్రికల్చరల్ అధికారులు, అంగన్వాడి ఉద్యోగులు సహా సుమారు 470 మంది పాల్గొని శిక్షణ పొందారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసేలా మండల అధికారుల బృందం సమగ్రంగా వ్యవహరించింది.

# జోసెఫ్ మృతి సామాజిక ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

**సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని**



**పాలేరు, నవంబర్ 29 (భద్రాద్రి న్యూస్):** మాజీ రిటైర్డ్ లెక్చరర్,కేవీపీఎస్ నాయకులు ఇనపనూరి జోసెఫ్(80) మృతి సామాజిక,ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. మండలంలోని పోలేపల్లి పంచాయతీ పరిధిలోని రాజీవ్ గృహకల్పలో జోసెఫ్ అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందారు.జోసెఫ్ మృతదేహంపై పోతినేని ఎర్ర జెండా కప్పి నివాళులర్పించారు. మృతునికి ఇద్దరు కుమారులు,ఒక కుమార్తె ఉన్నారు.జోసెఫ్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కానూరి హిమబిందు,బండి రమేష్,వై.విక్రమ్,మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు,జిల్లా కమిటీ సభ్యులు నంద్ర ప్రసాద్,బండారు రమేష్,నందిపాటి మనోహర్,షేక్ బషీరుద్దీన్,ఎస్.నవీన్ రెడ్డి,బీవీకే ఇంచార్జ్ వై.శ్రీనివాసరావు,రిటైర్డ్ లెక్చరర్ టీ.లక్ష్మినర్సయ్య,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్,నాయకులు నందిగామ కృష్ణ,కేవీ. నవీన్,ఆర్. ప్రకాష్,గోపి,బత్తుల లెనిన్,గుమ్మడి నర్సయ్య,బాబురావు,బీబీ,ఉపేందర్,జలెందర్ తదితరులు ఉన్నారు.

# పసుపులేటి శ్రీలత దంపతులు కాంగ్రెస్ లోకి చేరిక

**- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి**



**నేలకొండపల్లి , నవంబర్ 29 (భద్రాద్రి న్యూస్):-** నేలకొండపల్లి పట్టణానికి చెందిన సాయిరాం మెడికల్ నిర్వాహకులు పసుపులేటి శ్రీలత - ఉపేందర్ దంపతులు కాంగ్రెస్ పార్టీలో శనివారం చేరారు. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి వారికి కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.... "కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పని చేయాలన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు గెలుపు గుర్రాలకే అవకాశం ఉంటుంది" అని స్పష్టంచేశారు. అందరూ ఏకతాటిపై పనిచేసి పార్టీ అభ్యర్థిని ఘనవిజయంతో గెలిపించాలని దయాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బొడ్డు బొందయ్య, వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, మైసా శంకర్, రాంబాబు, దోసపాటి చంద్రశేఖర్, కనమర్లపూడి రమేష్, రాయపూడి నవీన్, ఐతనబోయిన శ్రీను, మన్నే రవి, లక్కమ్ ఏడుకొండలు, కొడాలి గోవిందరావు, వాకా శ్రీనాథ్, రమేష్, గుడిబోయిన వెంకటేశ్వర్లు, సుభాన్, వంగవీటి రవి తదితర నాయకులు పాల్గొన్నారు.

# ' సర్వజ్ఞ' విద్యార్థుల విజయ దుందుభి

**- ఖమ్మంఫ్లెక్స్-2025లో ప్రతిభకు పట్టం**




**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 29 (భద్రాద్రి న్యూస్):** ఖమ్మం పట్టణం వీడిఓస్ కాలనీ నందు గల సర్వజ్ఞ విద్యార్థుల విజయ దుందుభి. భారత తపాలా శాఖ, తెలంగాణ పోస్టల్ సర్కిల్ ఆధ్వర్యంలో నవంబర్ 28, శుక్రవారం నిర్వహించిన 'ఖమ్మంఫ్లెక్స్-2025' ఫిలటెలిక్ (పోస్టల్ స్టాంపుల) ప్రదర్శనలో సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు అత్యద్భుతమైన ప్రతిభను ప్రదర్శించి బహుమతులు సాధించారు. ఈ ప్రదర్శన విద్యార్థులను విశేషంగా ఆకర్షించింది. ఇందులో భాగంగా నిర్వహించిన వ్యాసరచన, క్విజ్, చిత్రలేఖనం వంటి విద్యార్థి-కేంద్రీకృత పోటీలలో సర్వజ్ఞ పాఠశాల 7వ, 8వ, 9వ తరగతి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. క్విజ్ పోటీలో మొదటి స్థానం చాతుర్య హరిణి, రెండోవ స్థానం జాస్మితశ్రీ, మూడవ స్థానం కోకిలప్రియ మరియు మొదటి కన్సోలేషన్ బహుమతి జగత్చంద్ర, రెండోవ కన్సోలేషన్ బహుమతి ఆవిష్ రాహుల్ కైవసం చేసుకోవడంతో పాటు వ్యాసరచన పోటీలో జాస్మితశ్రీ మొదటి స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఆర్. వి. నాగేంద్ర కుమార్ తమ చేతుల మీదుగా బహుమతులను అందజేసి అభినందించారు. ఆయన మాట్లాడుతూ, "కేవలం నిత్యవసర విద్యతో పాటు, ఇలాంటి పోటీలలో పాల్గొనడం ద్వారా విద్యార్థులు తమ అంతర్గత నైపుణ్యాలను, ప్రతిభను వెలికితీయాలి. భవిష్యత్తులో మన విద్యార్థులు ఇలాంటి అనేక పోటీలలో అగ్రస్థానంలో నిలబడాలి. ఈ విజయం సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులకు, ఉపాధ్యాయులకు గర్వకారణం" అని ప్రోత్సాహకరమైన సందేశాన్ని అందించారు. పాఠశాల ప్రిన్సిపాల్స్ మరియు ఉపాధ్యాయులు సైతం విద్యార్థులను హృదయపూర్వకంగా అభినందిస్తూ, వారి విజయ ప్రయాణాన్ని కొనియాడారు. ఈ విజయం సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులలోని దాగి ఉన్న సామర్థ్యానికి నిదర్శనమని తెలియజేశారు.

# నేర్చుకున్న అంశాలను మీమీ పాఠశాలలో ఇంప్లిమెంట్ చేయండి

**- జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి**





**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 29 (భద్రాద్రి న్యూస్):-** గత ఐదు రోజులుగా ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ లో జరుగుతున్న ప్రీ ప్రైమరీ పాఠశాలల ఇన్స్ట్రక్టర్లకు శిక్షణ సమావేశం ముగింపు కార్యక్రమం జిల్లా విద్యా శిక్షణ సంస్థలో జరిగింది. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ...ఈ ఐదు రోజుల శిక్షణా కార్యక్రమంలో జరిగిన అంశాల గురించి శిక్షణార్థుల నుండి అడిగి వివరంగా తెలుసుకున్నారు. అదేవిధంగా రిసోర్స్ పర్సన్స్ వివరించిన కృత్యాల గురించి వివరంగా అడిగి సమీక్షించారు. అనంతరం శిక్షణార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు మొట్టమొదటగా అభ్యసన కృత్యాలు నేర్చుకునేది పూర్వ ప్రాథమిక పాఠశాలలోనే అని, మీరు మొదటి గురువుగా వారికి గుర్తుండిపోతారు. కాబట్టి బాల బాలికల శారీరక మానసిక కౌశలాలను అభివృద్ధి పరచడంలో గాను మీరు ప్రయత్నం చేయాలని సూచించారు. అదేవిధంగా ఆటపాటల ద్వారా కృత్యాలను నిర్వహించడం ద్వారా పిల్లల అభ్యసన సామర్థ్యం పెరిగి తర్వాత వారు చేరబోయే ప్రాథమిక పాఠశాల మరియు తదుపరి విద్యలో వారు మరింతగా రాణించగలుగుతారు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు శ్రవణ్ , అనిల్, జీవన్ మరియు డైట్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ శ్రీనగర్‌లో ఫుడ్ ఫెస్ట్

**- విద్యార్థి దశలోనే ఆరోగ్యపరమైన ఆహార పదార్థాలపై అవగాహన**





**ఖమ్మం ప్రతినిధి ,నవంబర్ 29 (భద్రాద్రి న్యూస్) :** స్థానిక శ్రీనగర్ కాలనీ స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ లో మంచి ఆరోగ్యం కొరకు మంచి ఆహారం అని విద్యార్థులచే ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్స్‌తో కూడిన ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమములో ముఖ్య అతిథిగా డా. కొండా అన్విత పాల్గొని ఫుడ్ ఫెస్ట్‌ను ఘనంగా ప్రారంభించడం జరిగింది. పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు పాల్గొని, మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే ఆరోగ్యంపై శ్రద్ధ కలిగి ఉండాలని మంచి ఆహారం తీసుకుని శారీరకంగా, మానసికంగా, ధృఢంగా ఉండాలని జంక్ ఫుడ్స్ దూరం చేస్తూ మనం తీసుకునే ఆహారంలో పండ్లు, కూరగాయలు, నట్స్, చిరుధాన్యాలు, డ్రై ఫ్రూట్స్, గుడ్లు వంటివి ఎక్కువ మోతాదులో తీసుకోవాలని వాటిలోని పోషక పదార్థాలు ధృఢమైన శారీరక నిర్మాణానికి మరియు పెరుగుదలకు తోడ్పడతాయని తెలియజేశారు. విభిన్న ప్రాంతాల ఆహార పదార్థాలను మరియు రకరకాల ఆహార పదార్థాలతో ఇండియా ఫుడ్ కల్చర్ తెలిపేలా ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్స్ ఎంతో ఆకట్టుకున్నాయని తెలియజేస్తూ స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ సామాజిక అవగాహన కల్పించుటకు వారి ఆలోచనలను వికసింపజేయటానికి మరెన్నో వినూత్న కార్యక్రమాలు ఏర్పాటుచేస్తున్నామంటూ ఫుడ్ ఫెస్ట్‌లో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డా. కొండా అన్విత మాట్లాడుతూ మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుంది అధిక పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవటం వలన వ్యాధి నిరోధక శక్తి పెరిగి వ్యాధులు రాకుండా ఉండటమే కాకుండా మంచి శారీరక నిర్మాణం మరియు పెరుగుదల ఉంటాయని తెలియజేస్తూ విద్యార్థి దశలోనే ఆరోగ్య సూత్రాలను పాటించాలని అనారోగ్యకరమైన, హానికరమైన ప్యాకెట్ ఫుడ్ మరియు జంక్ ఫుడ్‌లను దూరం చేయాలని తెలియజేశారు. విద్యార్థుల ఫుడ్ స్టాల్స్‌లోని ఆహార పదార్థాలను వీక్షించి వారికున్న అవగాహనను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ ఫుడ్ ఫెస్టివల్స్ వంటి కార్యక్రమాల వలన విద్యార్థులకు భారతీయ ఆహార సంస్కృతి తెలియడమే కాకుండా మంచి ఆహారంపై శ్రద్ధ పెట్టేలా చేస్తుందని తెలియజేస్తూ అందరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.వి.ఆర్.మురళీమోహన్, అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# ఉద్యోగ విరమణ పొందిన ఏ ఎస్ ఐ ను సన్మానించిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 29 (భద్రాద్రి న్యూస్):** ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందిన ఏఎస్సై బి. దీప్లా ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు,శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాధ్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలందించారని, ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ నర్సయ్య, ఆర్ఐ కామరాజు పాల్గొన్నారు.

# యాదవులకు జనాభాపరంగా హక్కులు కల్పించాలి

**- నవీన్ యాదవ్ సన్మాన సభలో పాల్గొన్న మల్లిబాబు యాదవ్, చిత్తారు సింహాద్రి యాదవ్**





**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 29 (భద్రాద్రి న్యూస్):-** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో 18% ఉన్న యాదవులకు జనాభా నిష్పత్తిలో హక్కులు కల్పించాలని ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రంలో తొలి ఏకైక ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మెజారిటీతో విజయం సాధించిన సందర్భంగా శనివారం నాడు హైదరాబాదులో రాష్ట్ర అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో నవీన్ యాదవ్ కు సన్మాన కార్యక్రమం శుభం కన్వెన్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీందర్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ యాదవ్, రాష్ట్ర యువజన అధ్యక్షులు గొర్ల యశ్వంత్ యాదవ్, రాష్ట్రగొర్రెల పెంపకం దారుల ఫెడరేషన్ మాజీ చైర్మన్ కన్నెబోయిన రాజయ్య తదితర యాదవ సంఘాల నాయకులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నుండి మల్లి బాబు యాదవ్ ఆధ్వర్యంలో దాదాపు 50 మందికి పైగా ప్రతినిధులు పాల్గొన్నారు. సన్మానం కార్యక్రమంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఇప్పటికైనా చట్టసభలో మన యాదవుల సమస్యల్ని ప్రస్తావించడానికి శాసనసభ్యునిగా అడుగుపెడుతున్న నవీన్ యాదవ్ కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. యాదవులకు జనాభాపరంగా చట్టసభలలో ప్రాతినిధ్యం లేకుండా పోయిందని, తక్కువ జనాభా కలిగిన వారు ఐకమత్యంతో పదవులు సాధిస్తున్నారని, తరతరాలుగా యాదవులపై భౌతికంగా మానసికంగా దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. యాదవులంతా ఏకత్రాటిపైకి వచ్చి సమస్యల్ని పరిష్కరించుకోవాల్సిందిగా పిలుపునిచ్చారు. యాదవులు పశువులు గొర్రెలు వృత్తిని ఆధారంగా చేసుకుని అడవులలో జీవాలు మేపుకుంటూ కొండలు గుట్టలు ఎక్కి దిగుతూ, విష సర్పాలు వన్యప్రాణులు దాడులతో ఎంతోమంది చనిపోతున్నారని, 50 సంవత్సరాలకే మోకాళ్ళ నొప్పులతో కదలలేని పరిస్థితిలో అనారోగ్యంతో ఉంటున్నారని, ఇలాంటి దుర్భర జీవితం గడుపుతున్న యాదవులకు రాజ్యాంగంలో స్థానం లేకుండా గతంలో మనకు ఉన్న ఎస్ ఎన్ టి సర్టిఫికెట్ ను రద్దుచేసి బిసి డి లో చేర్చడం చాలా అన్యాయమని, బీసీ ఏ లో చేర్చాలని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 559 1016 జీవోలను ప్రభుత్వం అమలు చేయాలని, ప్రమాదవశాత్తు మరణించిన ప్రతి గొర్రెల కాపరికి బీసీ సోదరులు గీత కార్మికులు చేనేత కార్మికులు, మత్స్య కార్మికుల్లాగా నష్టపరిహారం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సన్మాన గ్రహీత నవీన్ యాదవ్ యాదవుల సమస్యల్ని చట్టసభల్లో ప్రస్తావించి పరిష్కరిస్తానని, రాజకీయాలు వర్గాలకతీతంగా యాదవులు ఐక్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నుండి కోదాడ శ్రీనివాస్ యాదవ్, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, రేఖ మురళి మారుతి ఎట్టయ్య పుట్టా ఉపేందర్, పల్లెబోయిన శ్రీనివాస్ వర్ధబోయి న నరసింహారావు, మొరి మేకల నాగేశ్వరరావు, తోడేటి లింగరాజు బరిగల రామ్మూర్తి అంగడాల అనిల్, సంగం బిక్షపతి యాదవ్ వాకదాని కోటేశ్వరరావు, మేకల సురేష్ మరియుతదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్లు , సీట్ బెల్టుల వినియోగం.. డ్రైవర్లకు రక్షణ కవచాలు: ఎస్సై కవిత




**ఖమ్మం ప్రతినిధి ,నవంబర్ 29( భద్రాద్రి న్యూస్):** హెల్మెట్లు , సీట్ బెల్టుల వినియోగంతో డ్రైవర్లకు రక్షణ కవచాలుగా పనిచేస్తాయని వెంసూర్ ఎస్సై కవిత అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ భాగంగా వేంసూరు మండలం మర్లపాడులో వాహనాల తనిఖీలో ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించి పట్టుబడిన పలువురు వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ముఖ్యంగా వేగ పరిమితులను పాటించడం, డ్రైవింగ్ చేస్తున్నప్పుడు ఫోన్‌లను ఉపయోగించకపోవడం వంటి నియమాలతో ప్రమాదాల అవకాశాలను పూర్తిస్థాయిలో తగ్గిస్తాయని అన్నారు. తరచుగా పరధ్యానంలో వాహనాలు నడుపుతూ.. ప్రమాదాలకు గురి అవుతున్నారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం అనేది వ్యక్తిగత భద్రతకు సంబంధించిన విషయం మాత్రమే కాకుండా సమాజానికి దోహదపడే మార్గమని అన్నారు.

# త్రివేణి లో ఘనంగా ప్రొఫెషనల్ డే




**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 29( భద్రాద్రి న్యూస్ ):** త్రివేణి పాఠశాలలో తల్లిదండ్రుల వృత్తుల గొప్పతనం తెలియజేయడం కొరకు విద్యార్థిని విద్యార్థులకు శనివారం ప్రొఫెషనల్ డే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంను ఉద్దేశించి త్రివేణి పాఠశాలల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ... ప్రొఫెషనల్స్ డే జరుపుకోవడం అనేది పిల్లలు తమ పరిసరాల్లోని కమ్యూనిటీ సహాయకుల గురించి తెలుసుకోవడానికి ఒక ఉత్తేజకరమైన మరియు నిజ జీవిత మార్గం. చిన్న పిల్లలను వివిధ వృత్తులకు పరిచయం చేయడం వల్ల కమ్యూనిటీ సహాయకుల ప్రాముఖ్యత మరియు మన దైనందిన జీవితంలో వారు పోషించే ముఖ్యమైన పాత్ర గురించి వారికి అవగాహన కలుగుతుంది అని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కమ్యూనిటీ ఎలా పనిచేస్తుందో మరియు కమ్యూనిటీలోని ప్రతి ఒక్కరూ ఎలా ముఖ్యమైన పనిని కలిగి ఉన్నారో పిల్లలకు నేర్పించడానికి ఇది ఒక గొప్ప మార్గం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు రకరకాల వేషధారణలో వచ్చి అలరించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల సిఆర్‌ఓ మురళి కృష్ణ , వైస్ ప్రిన్సిపల్ ముస్తఫా, స్వప్న క్యాంపస్ ఇన్చార్జి చార్లెస్ సందీప్ , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నామినేషన్ స్వీకరణ కేంద్రాలను సందర్శించిన లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీసీపీ



**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 29 (భద్రాద్రి న్యూస్):** గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ కేంద్రాలను అదనపు డిసిపి (లా&అర్డర్) ప్రసాద్ రావు సందర్శించారు. కొణిజర్ల, తనికెళ్ళ, మంచుకొండ, అమ్మపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయం లో ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. నామినేషన్ ముగింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాటు చెసిన అదనపు పోలీస్ బందోబస్తుతో నిశితంగా పర్యవేక్షించాలని పోలీస్ అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పకుండా పాటించాలని విజ్ఞప్తి చేశారు.